aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

శుక్రవారం
13-03-2026 సంపుటి : 01 సంచిక : 1 పేజీలు : 08 వెల : ₹5/-

ప్రజలతో...మహాప్రభ






BESQATI
besqati.com
Contact : info@besqati.com



Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ ANNUAL mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com




## 14నుంచి పదోతరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

హైదరాబాద్,మహాప్రభ

పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు.

-మిగతా 2 లో

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

## అప్పడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం

- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు

టెహ్రాన్,మహాప్రభ

ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది.

-మిగతా 2 లో





## మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

- ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా పెత్తనం ఏంటి
- ఎన్‌స్టీన్ ఫైల్స్‌లో దొరికి పోవడంతోనే అమెరికాకు దాసోహం
- లోక్‌సభలో రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

న్యూఢిల్లీ,మహాప్రభ

భారత విదేశాంగ విధానన్ని మోడీ అమెరికాకు తకట్టు పెట్టారని విపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. రష్యా నుంచి చమురు దిగుమతులకు అమెరికా అడ్డంకులేంటని ప్రశ్నించారు. మనం చమురు ఎక్కడ కొనాలో అమెరికా నిర్ణయిస్తుందంటే మన విదేశాంగ విధానం తాకట్టు పెట్టినట్లేనని అన్నారు. హర్మూజ్ జలసంధి నుంచి పెద్ద ఎత్తున దిగుమతులు జరగాల్సి ఉంది. యుద్ధం కారణంగా దిగుమతులు ఆగిపోయాయి. ఇది ఆరంభం మాత్రమే. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది. మనం ఎవరి నుంచి చమురు కొనాలో అమెరికా నిర్ణయిస్తోంది. రష్యా నుంచి చమురు కొనాలో..?వద్దో..? మనకు మనం నిర్ణయించుకోవాలి. రష్యా నుంచి చమురు కొనుగోలుపై అమెరికా జోక్యం ఎందుకు..? భారత్ వంటి పెద్ద దేశానికి మరోదేశం అనుమతి ఎందుకు..? ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆలోచించాను. నా ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికింది. ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రభావం ఎల్‌పీజీ దిగుమతులపై పడినట్లు ఉంది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలను పెట్రోలియం మంత్రే అంగీకరించారని రాహుల్ వ్యాఖ్యలు చేశారు. ఇవి దుమారం రేపాయి

-మిగతా 2 లో

## తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ క ఉమార్ రెడ్డి వెల్లడి




## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

- గవర్నర్ శుక్లా దంపతులకు ఘన స్వాగతం
- దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు




## హాల్‌టికెట్‌పై కుక్క ఫోటో.


OFFICE OF THE CONVENOR, CENTRALIZED SELECTION AND APPOINTMENT COMMITTEE-CUM-PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE, PATNA
Employment Notice No. 04/2022
Preliminary Test - Recruitment Examination for the post of Attendant [Peon (General + Orderly)], 2022
Admit Card (Candidate's Copy)

Registration Number: 1105618
Candidate's Name
Father's Name
Gender: Male Category: SC
Domicile Bihar: Yes PWBD(PH): No
DHAWAN DHAWAN DURGADIH BIKRAMGANJ ROTHAS Bihar 802212
Date of Examination: 15-03-2026 Reporting Time: 08:30 A.M. to 09:30 A.M. Gate Closure Time: 09:30 A.M.
(D15-3704) EKLAVYA CENTRAL SCHOOL, NEAR M.S. (BIHAR)

3 లో

## కేరళ సాక్షిగా 'కుంభమేళా మోనాలిసా' ప్రేమ వివాహం



3 లో

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

- ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్‌సిటిలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని ప్రకటన




## బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

- స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం
- తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

హైదరాబాద్,మహాప్రభ

నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో




## సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారు :



3 లో




# 14నుంచి పదోతరగతి పరీక్షలు

మొదటి తరువాయి



ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్కాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

# మన విదేశాంగ విధానం అమెరికాకు తకాట్టు

మొదటి తరువాయి



. దీంతో స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. నోటీసు ఇచ్చిన అంశంపైనే మాట్లాడాలని సూచించారు. సభ్యుల ఇష్టాఇష్టాల మేరకు సభ నడవదని స్పష్టం చేశారు. ఇదే అంశంపై పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. ఎప్‌స్టీన్ అంటూ లోక్‌సభలో విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. ఆ గందరగోళం మధ్యే మంత్రి మాట్లాడారు. ఇరాన్, అమెరికా – ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా – ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హార్ముజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు. గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు. భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. హర్దీప్‌సింగ్ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. అంతే కాకుండా ఎప్‌స్టీన్ అంటూ సభలో విపక్ష పార్టీల సభ్యులు బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.

# బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

మొదటి తరువాయి

బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

మొదటి తరువాయి

అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను



అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

**-నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు**
**-మంత్రి ఉత్తమ్ క ఉమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, (మహాప్రభ )**
తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

**గవర్నర్ శుక్లా దంపతులకు ఘన స్వాగతం**
**దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు**

**యాదాద్రి(మహాప్రభ )**
యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు



నిర్వహించారు అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

**-ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి**
**-ఫ్యూచర్‌సిటీలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని ప్రకటన**

**హైదరాబాద్, (మహాప్రభ )**
నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌కు వచ్చిందంటే హాలీవుడ్ నగరానికి వచ్చినట్లే అని సీఎం వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్‌తో తన కల నిజం కాబోతోందని వ్యాఖ్యానించారు. నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ విస్తరణకు తమ ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని




స్పష్టం చేశారు. ఫోర్త్‌సిటీని నిర్మిస్తున్నామని.. నెట్‌ఫ్లిక్స్ విస్తరణకు కావాల్సిన భూమిని ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. నెట్‌ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్‌ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమలు, ఐటీ శాఖల మంత్రి డి. శ్రీధర్‌బాబు, సినీనటుడు రానా దగ్గుబాటి, నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియోస్ సీఈఓ జెఫ్ షాపిరో, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తనకు సినిమాలపైన ఆసక్తి ఉందని.. తన బాల్యం నుంచి ఇప్పటి వరకు చిత్రరంగంలో అనేక మార్పులు వచ్చాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. బాహుబలి, కల్కి, ఆర్‌ఆర్‌ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని చెప్పుకొచ్చారు. చెన్నైలో ఉన్న తెలుగు సినిమా రంగాన్ని నందమూరి తారక రామారావు , అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్‌కు తీసుకువచ్చారని గుర్తుచేశారు. నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని పేర్కొన్నారు. తమ దృష్టి హాలీవుడ్‌పైనేనని తాను గతంలోనే చెప్పానని ప్రస్తావించారు. ప్రపంచంలోని 500 పెద్ద కంపెనీలను తెలంగాణకు తీసుకురావడానికి తాము ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని.. తమ రాష్ట్రం అంటేనే వ్యాపారమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# హాల్‌టికెట్‌పై కుక్క ఫోటో. షాక్‌కు గురైన అభ్యర్థి




**న్యూఢిల్లీ (మహాప్రభ )**
బీహార్‌లో షాకింగ్ ఘటన జరిగింది. జిల్లా కోర్టు పరీక్షల కోసం ఓ అభ్యర్థి అప్లికేషన్ దరఖాస్తు చేసుకోగా, అతనికి వచ్చిన హాల్‌టికెట్‌పై కుక్క ఫోటో ఉన్నది. దీంతో బీహార్ జిల్లా కోర్టు పరీక్షా విధానంపై విమర్శలు వెల్లువెత్తాయి. వివరాల్లోకి వేళ్తే.. రితేశ్ కుమార్ అనే అభ్యర్థి నాలుగేళ్ల క్రితం సివిల్ కోర్టులో ప్యూన్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అడ్మిట్ కార్డు(గూ౧ఎఠ్ ఝుతీ౧)లో కుక్క ఫోటో చూసి షాక్ తిన్నాడు. హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత తన ఫోటో స్థానంలో కుక్క ఫోటో ఉన్నట్లు గుర్తించానన్నారు. ఈ ఫోటో చూసి తాను షాక్‌కు గురైనట్లు చెప్పాడు.కోర్టు పరీక్షలు నిర్వహిస్తున్న రిక్రూట్మెంట్ బోర్డుకు ఫిర్యాదు చేశాడు. తప్పును సవరించాలని అతను డిమాండ్ చేశాడు. మార్చి 15వ తేదీన బీహార్ సివిల్ కోర్టు రిక్రూట్మెంట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఆ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు ఏదైనా గుర్తింపు కార్డును కూడా తీసుకెళ్లాల్సి ఉంటుంది.

# మిగ్-29 యుద్ధ విమానంలో విహరించిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్..



**న్యూఢిల్లీ: (మహాప్రభ )**
సరిహద్దుల్లో సంసిద్ధతను భారత వైమానిక దళం ప్రదర్శించింది. భారతీయ వైమానిక దళ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ . మిగ్-29 యూపీజీ మల్టీరోల్ యుద్ధ విమానాహలో విహరించారు. వెస్ట్రన్ ఎయిర్ కమాండ్ ప్రాంతానికి చెందిన ఓ ఎయిర్‌బేస్ నుంచి ఆయన ఇవాళ మిగ్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. సున్నితమైన సెక్టార్ల వద్ద సెక్యూర్టీ ఆపరేషన్స్ పరీక్షించారు. ఫైటర్ పైలట్ దుస్తుల్లో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ... అప్‌గ్రేడ్ చెందిన మిగ్-29 విమానంలో ఒంటరిగా సోర్టీ నిర్వహించారు. ఐఏఎఫ్ మిగ్-29 దళంలో అత్యాధునిక వర్షన్‌కు చెందిన మిగ్-29 యూపీజీ మోడల్ యుద్ధ విమానం జత కూడింది.

# తలేఘాన్ అణు కేంద్రం ధ్వంసం



**టెల్ అవివ్ (మహాప్రభ )**
ఇరాన్‌లో ఉన్న ఓ న్యూక్లియర్ కేంద్రాన్ని తాజా దాడుల్లో ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు పేర్కొన్నాయి. ఆ కేంద్రం నుంచి ఇరాన్ అణ్వాయుధాలను డెవలప్ చేస్తున్నదని, కీలకమైన పరీక్షలు చేపడుతున్న ఆ కేంద్రంపై దాడి చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. టెహ్రాన్‌కు ఆగ్నేయంగా సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న తలేఘాన్ కాంపౌండ్‌పై ఇజ్రాయెల్ వైమానిక దళాలు దాడి చేసినట్లు ఐడీఎఫ్ చెప్పింది. ఈ కేంద్రం నుంచి ఇరాన్ ఇటీవల కాలంలో అత్యాధునిక విస్పోటక పదార్ధాలను తయారు చేసినట్లు ఐడీఎఫ్ ఆరోపించింది.ఏఎంఏడీ ప్రాజెక్టు కోసం ఇక్కడే అత్యంత సున్నితమైన పరీక్షలు చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అణ్వాయుధాల తయారీ కోసం ఇరాన్ అత్యంత రహస్యంగా అమద్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం తెలిసిందే. ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం.. అమద్ ప్రాజెక్టులో భాగంగా 1989 నుంచి 2003 వరకు తలేఘాన్ కేంద్రంలో ఇరాన్ అణ్వాయుధాలు డెవలప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2024 అక్టోబర్‌లో జరిగిన దాడిలో కూడా తలేఘాన్ కాంపౌండ్ దెబ్బతిన్నది. అయితే ఈ కాంపౌండ్‌ను మళ్లీ పునర్ నిర్మిస్తున్నారని తెలిసిందని, ఈ నేపథ్యంలో దాన్ని టార్గెట్ చేసినట్లు ఇజ్రాయెల్ మిలిటరీ చెప్పింది. తలేఘాన్ అణు కేంద్రం నుంచే ఇరాన్ అణ్వాయుధాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఆధారాలు ఉన్నాయని ఇజ్రాయెల్ ఆరోపించింది.

# కేరళ సాక్షిగా 'కుంభమేళా మోనాలిసా' ప్రేమ వివాహం

**తిరువనంతపురం : (మహాప్రభ )**
కుంభమేళా మోనాలిసాగా ప్రఖ్యాతి పొందిన భోస్లే బుధవారం ప్రేమ వివాహం చేసుకున్నారు. కేరళ రాజధాని తిరువనంతపురం సమీపంలోని శ్రీ నైనార్ దేవాలయం వేదికైంది. ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైన మహారాష్ట్రకు చెందిన ఫర్మాన్ ఖాన్‌ను ఆమె పెళ్లి చేసుకున్నారు. ఇద్దరూ ఎనిమిది నెలలుగా ప్రేమలో ఉన్నారు. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో ఫొటోల ద్వారా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మోనాలిసా భోస్లే సోషల్ మీడియాలో వైరల్‌గా మారారు. ఆమె ఒక సినిమా షూటింగ్ కోసం కేరళ వచ్చారు. ఆమె ప్రేమ విషయం తెలిసి, కేరళలో షూటింగ్ నుంచి



మోనాలిసాను ఇంటికి తీసుకెళ్లేందుకు ఆమె తండ్రి అక్కడకు చేరుకున్నారు. విషయం తెలిసిన మోనాలిసా.. ఫర్మాన్‌తో కలిసి తంపనూర్ పోలీసులను ఆశ్రయించారు. ఆమె వయసు 18 ఏళ్లు దాటాయనే విషయాన్ని గుర్తించిన పోలీసులు ఆమెకు రక్షణ కల్పించారు. స్థానిక యువకులు ఈ వివాహ ఏర్పాట్లు చేశారు. ఎంపి ఎఎ రహీమ్, కేరళ మంత్రి వి. శివన్‌కుట్టి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.వి. గోవిందన్ తదితర ప్రముఖులు వివాహానికి హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో కొత్త దంపతులు మాట్లాడుతూ కేరళ కంటే ఉత్తమ ప్రాంతం దేశంలో లేదని అన్నారు. 'ఎక్కడైనా మీది ఏ మతం అని అడుగుతారని, కేరళలో మాత్రం మీరు సురక్షితంగా ఉన్నారా.. అని' అడుగుతారని ప్రశంసించారు.

# ప్రతి దేశానికి పునాది దాని ఇంధన భద్రతే

**న్యూఢిల్లీ (మహాప్రభ )**
ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కారుపై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ మరోసారి విమర్శలు గుప్పించారు. గురువారం లోక్‌సభ లో మాట్లాడిన ఆయన.. ఇంధన భద్రత విషయంలో భారత ప్రభుత్వం అమెరికా తో రాజీపడిందని ఆరోపించారు. ఈ రాజీతో వివిధ చమురు సరఫరాదారులతో తన సంబంధాలను నిర్ణయించే అధికారాన్ని అమెరికాకు కట్టబెట్టినట్లు అయ్యిందని ఆయన మండిపడ్డారు.అమెరికా -- ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంతో భారత్ సుదీర్ఘ పరిణామాలన ఎదుర్కోవాల్సి వస్తుందని



రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం హోర్ముజ్‌జలసంధి గుండా జరుగుతుందని, జీవనాడి లాంటి ఆ జలసంధి మూతపడటం తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని అన్నారు. ముఖ్యంగా భారత్‌కు ఎక్కువ ఇబ్బందులు కలుగనున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఎందుకంటే మనం దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువులో సింహభాగం హోర్ముజ్ జలసంధి నుంచే సరఫరా అవుతుందని చెప్పారు. నొప్పి ఇప్పుడిప్పుడే ప్రారంభమైందని, గ్యాస్ కొరత కారణంగా ఇప్పటికే రెస్టారెంట్‌లు మూతపడుతున్నాయని రాహుల్‌గాంధీ అన్నారు. వీధి వ్యాపారులపై గ్యాస్ కొరత తీవ్ర ప్రభావం చూపుతున్నదని వ్యాఖ్యానించారు. ప్రతి దేశానికి పునాది దాని ఇంధన భద్రతేనని ఆయన నొక్కి చెప్పారు. ఇది చిన్న విషయం కాదని, మనం ఎక్కడి నుంచి చమురు కొనుగోలు చేయాలి..? రష్యా నుంచి కొనాలా వద్దా అనేవి అమెరికా

# సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులు కారు :

**న్యూఢిల్లీ (మహాప్రభ )**
విపక్షాలు తనకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన నేపథ్యంలో ఇవాళ (గురువారం) లోక్‌సభ స్పీకర్ (హ్రీని ఘుఎష్ఘు హాజూఘునెవతీ) ఓం బిర్లా స్పందించారు. తాను ఎల్లప్పుడూ ప్రతి ఎంపీకి సభలో మాట్లాడే అవకాశం కల్పించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. సభ నియమ నిబంధనలకు ఎవరూ అతీతులుకారని చెప్పారు.లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని ఉద్దేశించి స్పీకర్ ఓంబిర్లా ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఎంపీల మైక్రోఫోన్లను నియంత్రించాననే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సభలో ఎవరికీ ప్రత్యేక వెసులుబాట్లు ఉండవని చెప్పారు. నిబంధనల ప్రకారమే కార్యకలాపాలు నడుస్తాయన్నారు. ప్రధాని, మంత్రులు కూడా




ఏదైనా ప్రకటన చేయడానికి ముందు సభ నిబంధనల ప్రకారం నోటీసులు ఇవ్వాలని చెప్పారు. మైక్రోఫోన్‌లను ఆన్ లేదా ఆఫ్ చేయడానికి స్పీకర్ దగ్గర ఎలాంటి బటన్ ఉండదని అన్నారు. ఈ విషయం విపక్ష నేతలకు కూడా తెలుసని చెప్పారు. మాట్లాడేందుకు అనుమతి ఉన్న సభ్యుడికి మాత్రమే మైక్రోఫోన్ ఆన్ అవుతుందని తెలిపారు. తనపై విపక్షాలు కొంతకాలంగా చేస్తున్న విమర్శలకు ఓంబిర్లా ఈ విధంగా సమాధానం ఇచ్చారు. విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై రెండ్రోజుల చర్చ అనంతరం బుధవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. మూజుబాని ఓటుతో అది వీగిపోయింది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం, ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబెపై చర్యలు చేపట్టకపోవడం లాంటి కారణాలతో విపక్షాలు ఈ అవిశ్వాస తీర్మానాన్ని తీసుకొచ్చాయి. అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పూర్తయ్యేవరకు సభకు దూరంగా ఉన్న స్పీకర్.. తీర్మానం వీగిపోగానే మళ్లీ యథావిధిగా విధులకు హాజరయ్యారు.







# సంపాదకీయం

## . ధాన్యం ఎగుమతి ,దిగుమతులను సమీక్షించాలి !



పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷–యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు దమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం మందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

## దివ్యాంగులు, వయోవృద్ధుల నిర్ధారణ శిబిరాలకు విశేష స్పందనఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

-పిచ్చాటూరు, కెవిబి పురం లలో హాజరైన ఎమ్మెల్యే ఆదిమూలం
-ఎమ్మెల్యే చొరవతో జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణం



**(సత్యవేదునియోజకవర్గం) మహాప్రభ**
గురువారం నియోజకవర్గంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు జీవన పరికరాలు పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరాలకు విశేష స్పందన లభించింది. వందలాదిగా వృద్ధులు, దివ్యాంగులు హాజరై నిర్ధారణ పరీక్షలు చేసుకొని రశీదులు పొందారు. పిచ్చాటూరు మండలం కీలపూడి ఎంపీపీ పాఠశాలలో, కేవిబి పురం జడ్పీ హైస్కూల్ లలో జరిగిన ఈ నిర్ధారణ శిబిరం లో గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు. ఈ శిబిరానికి హాజరైన వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఎంపీడీఓ లకు ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. కాస్త ఆలస్యమైన నిర్ధారణ శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి, వారికి రసీదు ఇచ్చి పంపాలని అక్కడే ఉన్న వైద్య బృందానికి సూచించారు. అనంతరం నిర్ధారణ పరీక్షలు పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా రసీదులు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో ప్రభుత్వం పరికరాలు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చివరగా కెవిబి పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా స్కాలర్షిప్ పత్రాలను అందజేశారు జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూ.25 లక్షల తో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా గురువారం భూమి పూజ చేశారు. ఉదయం10 గంటలకు ఎమ్మెల్యే పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు చేరుకొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జూనియర్ కళాశాల జాతీయ రహదారికి, అరణియార్ జలాశయానికి మధ్యలో ప్రమాదకర ప్రాంతంలో ఉందన్నారు. 30 ఏళ్ళ క్రితం ఈ కళాశాలను ప్రస్తుత ముఖ్యమంత్రి గా ఉన్న శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కళాశాలకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణం కోసం పలుమార్లు జిల్లా కలెక్టర్ తో పాటు ఏపీ అసెంబ్లీలో కూడా ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇందుకు స్పందించిన ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈవో ద్వారా 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.25 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఈ పనులకు సంబంధించి టెండర్లు ప్రక్రియ పూర్తి కావడంతో నేడు భూమి పూజ జరుగుతుండడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించి నెలరోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థి తల్లిదండ్రులు నల్లగా ఉన్నారు.





-తల్లిదండ్రులు లేబర్ పని చేసేవారు.
తల్లిదండ్రులు జంగిల్ నుంచి వచ్చారు.
-విద్యార్థినిని అవమానపరిచిన ప్రిన్సిపల్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు.

**మెదక్ జిల్లా ( మహాప్రభ**
మెదక్ పట్టణంలో టి జి ఆర్ యస్ పాఠశాలలో మనస్విని ఏడవక తరగతి చదువుకుంటుంది.వివరాలలోకి వెళితే పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని మనస్విని తల్లిదండ్రులు నల్లగా ఉన్నారని జంగిల్ నుంచి పట్టుకొచ్చారని లేబర్ పని చేసే వాళ్ళని ఇలాంటి తల్లిదండ్రుల పిల్లలకు టీసీ ఇచ్చి పాఠశాల నుండి పంపించాలని మనస్విని తోటి విద్యార్థినిలతో ప్రిన్సిపాల్ అవమానకర వ్యాఖ్యలు చేశారు. ప్రిన్సిపల్ కు నర్సు ఆశా తోడయ్యారు.మనస్వినికి ఫిబ్రవరి 20వ తేదీన కిడ్నీ స్టోన్ సమస్యతో బాధ పడ్డారని తెలిపింది. ఇట్టి విషయం పాఠశాల సిబ్బంది ద్వారా కొల్చారం మండలం నాయినీ జలాల్ పూర్ గ్రామానికి చెందిన మనస్వి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో తల్లిదండ్రులు ఎల్లం, జ్యోతి పాఠశాల చేరుకుని మెదక్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స ఛేహించి ఇంటికి తీసుకెళ్లారు. కిడ్నీ స్టోన్ తగ్గిన తర్వాత వారం రోజుల తర్వాత తల్లిదండ్రులు వారి అమ్మాయిని పాఠశాలకు తీసుకెళ్లారు తీసుకెళ్లిన తర్వాత విద్యార్థిని మనస్విని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని నువ్వు మా పైనే చాడీలు చెప్తున్నావా ఇంకా మూడు సంవత్సరాలు ఈ స్కూల్లో ఎలా చదువుతావు అని ప్రిన్సిపాల్, ఆశ నన్ను భయభ్రాంతులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేసింది అంతేకాకుండా అనారోగ్యానికి గురై వాంతులు చేసుకున్న సందర్భంలో కూడా నా పట్ల నర్సు ఆశా దురుసుగా ప్రవర్తించారని విద్యార్థిని తెలిపింది.అలాగే తనతో పాటు చదువుకునే విద్యార్థుల ముందు పాఠశాలలో పనిచేసే నర్సు ఆశాజ్యోతి తన తల్లిదండ్రులను కూడా కించపరిచేలా అవమాన వ్యాఖ్యలు చేసిందని తెలిపారు ఈనెల మార్చి ఆరో తేదీన విద్యార్థిని ఆమె తల్లిదండ్రులు పాఠశాలకు తీసుకెళ్లగా కిడ్నీ స్టోన్ పూర్తిగా తగ్గిన తర్వాతనే పాఠశాలకు రావాలని పాఠశాల ప్రిన్సిపాల్ చెప్పడంతో ఇంటికి తీసుకెళ్లారు 20 రోజుల నుండి తను ఆరోగ్యంగా ఉన్నానని చెప్పినప్పటికీ కూడా తనను పాఠశాలకు రానివ్వడం లేదని విద్యార్థి కన్నీరు అయింది. తమ కూతుర్ని పాఠశాలలో చేర్పించేలా చూడాలని కలెక్టర్ ప్రతిమ సింగ్ కి విద్యార్థిని తల్లిదండ్రులు ఎల్లం, జ్యోతి చెప్పుకొచ్చారు

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా హెల్త్ క్యాంపు



**పెద్దపల్లి, ( మహాప్రభ**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి పట్టణ 9వ వార్డులో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ, ఆరుగురు స్పెషలిస్ట్ వైద్యులతో క్యాంపు ఏర్పాటు చేయడం సంతోషకరమని, 9వ వార్డు ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జన్న సహకారంతో కార్పొరేట్ హాస్పిటల్ స్థాయిలో అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, ప్రసవాలు జరుగుతున్నాయని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. తరువాత చైర్మన్, కౌన్సిలర్లను డీఎంహెచ్ఓ ప్రమోద్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాదీమ్, తూముల లత సుభాష్, నల్లాల పద్మ సురేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన రాణి కుటుంబానికి - నష్టపరిహారం చెల్లించాలి,

-తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిల మల్లు,
- దేవరకొండ డివిజన్ వడ్డెర కులం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ,




**దేవరకొండ ( మహాప్రభ**
దేవరకొండ డివిజన్ లోని చింతపల్లి మండలంలోని మాదాపురం గ్రామానికి చెందిన పల్లపు రాణి, ఇటీవల గర్భసంచి సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని హాయ గీర హాస్పిటల్ లో గర్భసంచి సర్జరీ చేయించుకోవడానికి చేరింది, వైద్యుల నిర్లక్ష్యం వల్ల మరణించిందని, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి మల్లు, దేవరకొండ వడ్డెర కులం డివిజన్ అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ఆరోపించారు, మరణించిన పల్లపు రాణి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి అనాథ అయిన ఆమె ఇద్దరి పిల్లలను ఆదుకోవాలని గురువారం వనస్థలిపురంలోని హాస్పిటల్ ముందు ధర్నాకు దిగారు, వనస్థలిపురం పోలీసులు ఈ విషయంలో ధర్నాలు పాల్గొన్న వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సమాధానముతో తెలిపారు, ఈ ధర్నా కార్యక్రమంలో దాదాపు 150 మంది పాల్గొన్నారు తెలిపారు.

# అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలపై ఫోటో

**-ఎగ్జిబిషన్‌ను వీక్షించిన జిల్లా కలెక్టర్, ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డి .వి శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు**



**మెదక్ జిల్లా (మహాప్రభ )**
జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ కే రామచంద్ర రాజు, ఏపీఆర్ఓ బాబు, డిపిఆర్ఓ సిబ్బందితో కలిసి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ , జిల్లా అధికారులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వారు పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించేలా ఈ ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం పట్ల డిపిఆర్ఓ రామచంద్ర రాజు,ఏపీఆర్ఓ బాబు, ఫోటోగ్రాఫర్ ప్రదీప్ ను, సమాచార శాఖ సిబ్బంది నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, నోడల్ అధికారి శ్రీనివాస్ , సంబంధించిన ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల,పట్టణాల అభివృద్దే దేశ అభివృద్ధి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా (మహాప్రభ )**
గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెండవ సెషన్ లో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు ,సర్పంచులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. గ్రామాల పట్టణాల అభివృద్ధి దేశ అభివృద్ధిని, వాటి అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం పని చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య మాట్లాడుతూ.. గ్రామాలు పచ్చదరంగా మారాలన్నారు. మొక్కల పెంపకం ,ఆర్థిక వనరులను సమకూర్చుకొని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలను సమన్వయం చేసుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డి సి హెచ్ శివ దయాల్ మాట్లాడుతూ.. ప్రజలందరికీ అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల్లో పౌష్టికాహారం లోపం గుర్తించి, పౌష్టికార లోపాన్ని శాశ్వతంగా తొలగించాలన్నారు.
వివిధ పోషకాహారాలు ఉన్న ఆహారాన్ని ప్రజలు తీసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిరంతరం ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువల శుభ్రత చేపట్టాలన్నారు. వర్షాకాలానికి ముందస్తు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలందరికీ పెన్షన్లు ,ఉపాధి హామీ, మహిళల సంరక్షణ, స్వయం సహాయక బృందాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు.
జిల్లా విద్యాధికారి విజయ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, తరగతులు నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా హెల్త్ క్యాంపు



**పెద్దపల్లి,- (మహా ప్రభ )**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి పట్టణ 9వ వార్డులో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ, ఆరుగురు స్పెషలిస్ట్ వైద్యులతో క్యాంపు ఏర్పాటు చేయడం సంతోషకరమని, 9వ వార్డు ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జన్న సహకారంతో కార్పొరేట్ హాస్పిటల్ స్థాయిలో అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, ప్రసవాలు జరుగుతున్నాయని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. తరువాత చైర్మన్, కౌన్సిలర్లను డీఎంహెచ్ఓ ప్రమోద్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాదీమ్, తూముల లత సుభాష్, నల్లాల పద్మ సురేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి అందించిన పోలీసులు

**కరీంనగర్ రూరల్, - (మహా ప్రభ )**
జనవరి 27న బొమ్మకల్ గ్రామంలో తన వన్‌ప్లస్ ఫోన్ పోగొట్టుకున్న యశ్వాడ బాల సరస్వతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.సీఐఆర్ టెక్నాలజీ ద్వారా ఆ ఫోన్ మహారాష్ట్రలో ఉన్నదని గుర్తించి, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ రికవరీ చేశారు.గురువారం నాడు రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆ ఫోన్‌ను సంబంధిత యజమాని బాల సరస్వతికి అప్పగించారు.

## తూప్రాన్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళా డాక్టర్లకు, సిబ్బందికి సన్మానం**




**తూప్రాన్ - (మహా ప్రభ )**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా తూప్రాన్ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో గురువారం ఉదయం మహిళా డాక్టర్లను, మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం, సంక్షేమం, సమాజంలో వారి పాత్రపై వైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ వైద్యాధికారి డాక్టర్ రాణి శర్మ మాట్లాడుతూ మహిళలు కుటుంబం, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రవీణ్ కుమార్, భవాని ప్రసాద్, బ్లేస్సి పాల్గొని మహిళల ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. అలాగే జూనియర్ అసిస్టెంట్ సురేష్, ఫార్మసిస్టులు వెంకటేశ్వర్ గౌడ్, సౌజన్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరమణ, యాదగిరి, సుష్మ, కవిత, నాగమణి తదితరులు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా జరిగింది.

## పదకొండవ రోజుప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు.

ఇంటర్మీడియట్ విద్యాధికారి- మాధవి.



**మెదక్ జిల్లా (మహాప్రభ )**
గురువారం జరిగిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర కెమిస్ట్రీ I, కామర్స్ I పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6085 గాను 5895 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 279 గాను 260 విద్యార్థులు పరీక్షకు హాజరయారు. జిల్లాలో పదకొండవ రోజు హాజరు శాతం 96.71 % గా నమోదైంది. ఈరోజు తో మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తి కావడం జరిగింది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదంటి కల నెరవేర్చేందుకు వస్తున్న ముఖ్యమంత్రి


**చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**
**-ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ**



**(నాయుడుపేట) మహాప్రభ**
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేటకి ఈ నెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేటలో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించేందుకు విచ్చేయుచున్న సందర్భంగా నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గ రాజకీయ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, మరియు సమన్వయంపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులందరినీ కోరుతున్నానని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు.


## ప్రథమ వర్ధంతికి హాజరైన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి.

**-రొయ్యల. పోచయ్య చిత్రపటానికి ఘన నివాళులు.**



**మెదక్ జిల్లా (మహాప్రభ )**
రామాయంపేట పట్టణానికి చెందిన రొయ్యల పోచయ్య ప్రథమ వర్ధంతిని గురువారం వారి స్వగృహంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి హాజరై రొయ్యల. పోచయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని తెలిపారు. వీరి వెంట రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్, నాయకులు పుట్టి యాదగిరి, సుప్రభాత్ రావు, ఉమామహేశ్వర్, రమేష్, అస్నుద్దీన్, సుభాష్,బాలు, రాంకీ,శ్రీను, సాయి,నిఖిల్ తదితరులు ఉన్నారు.

**నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్**



**దేవరకొండ(మహాప్రభ )**
దేవరకొండ నియోజకవర్గంలో, హైదరాబాద్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్, నేనావత్ కిషన్ నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ,బాలు నాయక్, లక్ష్మణ్, గణేష్, జైపాల్ నాయక్, నాగార్జున నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలను గౌరవించడమే సమాజ అభివృద్ధి

**-ఎం కె ఆర్ కళాశాల ప్రిన్సిపాల్"**




**దేవరకొండ(మహాప్రభ )**
దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( అటానమస్ ) లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో డబ్ల్యూ ఈసీ ( ఉమెన్స్ ఎంపవర్మెంట్ సెల్ ) విభాగం ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ " స్త్రీలు " లేకపోతే మానవ మనుగడ లేదని వివరించారు, స్త్రీలను సమాజంలో కుటుంబంలో గౌరవించి పూజించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు, ముఖ్య అతిథిగా విచ్చేసిన కుకూడాల ఉమా మహేశ్వరి మాట్లాడుతూ ఇంట్లో సమాజంలో మహిళలు అనేకమైన గృహహింసకు ఆటుపోట్లకు లోనవుతున్నారని, వాటన్నిటిని అధిరోహించి వంటింటికి పరిమితం కాకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని వివరించారు, అనంతరం మహిళా సిబ్బంది మహిళలను శాలువాలతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోటయ్య, కోఆర్డినేటర్ లింగయ్య, డాక్టర్ కె, రేణుక, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్. వి. మకట్ లాల్, డాక్టర్ కె, పృదు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు

# కులం పేరుతో దూషించిన వారిని- కఠినంగా శిక్షించాలి:

**డివిజన్ అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ.**



**దేవరకొండ (మహాప్రభ )**
రంగారెడ్డి జిల్లా కుతుల్లాపూర్ గ్రామంలో ఉప్పు బస్వంత్ అనే వడ్డెర కులానికి చెందిన అదే గ్రామానికి చెందిన రాములు నాయక్ అనే వ్యక్తి కులంతో దూషిస్తూ నీచమైన, హేయమైన మాటలతో దూషించాడని, దేవరకొండ డివిజన్ వడ్డెర కులం అధ్యక్షుడు ఇరగ దిండ్ల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, వడ్డెర కులం పేరుతో ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరిని దూషించిన కఠినంగా శిక్షించాలని తెలిపారు, వడ్డెర కులస్తులను కులం పేరుతో దూషిస్తే ఊరుకునేది లేదని వారికి అండగా ఉంటామని ఆయన తెలిపారు

# స్పటిక- నల్ల బెల్లం పట్టివేత

**దేవరకొండ (మహాప్రభ )**



దేవరకొండ పరిధిలోని మైనంపల్లి- పోలేపల్లి రహదారిపై ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు, ఈ క్రమంలో అక్రమంగా తరలిస్తున్న 330 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల స్పటికలు అధికారులు స్వాధీనం చేసుకున్నారు, ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో జరిగింది, ఈ దాడిలో సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ, వీరబాబు, ఎక్సైజ్ కానిస్టేబుల్ భాను, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు, నిబంధనలు అతిక్రమించి స్పటిక, నల్ల బెల్లం, గుడుంబా తయారీ చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# క్రీడల్లో మెరిసిన పోలీసు సిబ్బంది

**-పోలీసు సిబ్బంది ప్రతిభకు వేదికైన క్రీడలు**
**-మెదక్‌లో ఘనంగా ముగిసిన పోలీసు స్పోర్ట్స్ మీట్**
**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్.**



**మెదక్ జిల్లా (మహాప్రభ )**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా పోలీసు క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా ముగిశాయని జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు విభాగాలకు చెందిన సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. క్రీడల ద్వారా సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం పెంపొందించడమే కాకుండా విధుల్లో ఉండే ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వేస్లీ కళాశాల మైదానంలో డిఏఆర్ మెదక్ మరియు డీపీవో మెదక్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా జరిగిందని, ఈ మ్యాచ్‌లో డిఏఆర్ మెదక్ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచింది. అలాగే కబడ్డీ పోటీలో డిఏఆర్ మెదక్ జట్టు మెదక్ డివిజన్‌పై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. వాలీబాల్ పోటీలో కూడా డిఏఆర్ మెదక్ జట్టు తూప్రాన్ డివిజన్‌పై గెలిచి విజేతగా నిలిచింది. బ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్ విభాగంలో సత్యనారాయణ విజేతగా నిలవగా, సుధాకర్ రన్నర్‌గా నిలిచారు. డబుల్స్ విభాగంలో యాదగిరి, దీనకర్ జోడీ విజేతలుగా నిలవగా, ఆంజనేయులు, రమేష్ జోడీ రన్నర్స్‌గా నిలిచారు. అధికారుల విభాగంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ మరియు మెదక్ సీఐ మహేష్ జోడీ విజేతలుగా నిలిచారు. అధికారుల సింగిల్స్ విభాగంలో మెదక్ సీఐ మహేష్ విజేతగా నిలవగా, ఆర్ఎస్ఐ సుభాష్ రన్నర్‌గా నిలిచారు. మహిళల విభాగంలో నిర్వహించిన పోటీల్లో తేజస్విని, దేవిభాయి విజేతలుగా నిలవగా, సరిత, కవిత రన్నర్స్‌గా నిలిచారు. మహిళల సింగిల్స్ విభాగంలో మౌనిక విజేతగా నిలవగా, పూజ రన్నర్‌గా నిలిచింది. అథ్లెటిక్స్ పోటీల్లో విజయం సాధించిన సిబ్బందికి జిల్లా ఎస్పీ గారు ట్రోఫీలు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది విధుల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. రోజువారీ విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ విభాగాలకు చెందిన పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని క్రీడాస్ఫూర్తితో పోటీ పడటం అభినందనీయమని అన్నారు. మెదక్ జిల్లా నుండి పలువురు సిబ్బంది జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది సిబ్బంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా పేరును మరింత ఉన్నతంగా నిలపాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలను మరింతగా నిర్వహిస్తూ వారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, శుభష్ చంద్ర బోస్, రంగనాథ్, సీఐలు జార్జ్, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, మహేష్, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

**మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్**



**ఆమనగల్లు, (మహాప్రభ )**
ఆమనగల్లులో పేరుకుపోయిన ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ తెలిపారు.బుధవారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్‌లతో కలిసి ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సదుపాయాలు, సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజలు సీసీ రోడ్ల నిర్మాణాలు, అండర్ డ్రైనేజీ పనులు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి అంశాలను ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు.చైర్మన్ పత్యనాయక్ మాట్లాడుతూ, "వార్డుల సమగ్రాభివృద్ధికి చొరవ తీసుకుంటాం. ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి" అని పేర్కొన్నారు.వార్డుల్లో డ్రైనేజీలు, నీటి సరఫరా పరిస్థితులను పరిశీలించిన ఆయన, ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరచడం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా నిర్వహించడం, కార్యాలయాల పరిశుభ్రత, పన్ను వసూళ్లు, ఫైల్స్ క్లియరెన్స్, నిరంతర తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుల్లారెడ్డి అనూష శ్రీశైలం, విద్యానగర్ కాలనీ అధ్యక్షుడు ఎంఏ పాషా, కాలనీ వాసులు ఉదయ్, శేఖర్, రహీం, సాయి, శ్రీకాంత్, సతీష్, శ్రీనివాస్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇందిరమ్మ బిల్లులు మంజూరు చేయాలని**
**వినతిపత్రం సమర్పించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**




**వెల్దండ,(మహాప్రభ )**
వెల్దండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు.మంగళగిరి సుహాసిని (ఆంజనేయులు కుమార్తె), మట్ట శోభ (వెంకటయ్య కుమార్తె), బస్నమోని సరిత, కొమ్ము రజిత (రమేష్ కుమార్తె) వంటి లబ్ధిదారులు బిల్లులు మంజూరు కావాలని ఎదురుచూస్తున్నారని సర్పంచ్ వివరించారు.వినతిపత్రంపై స్పందించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, త్వరలోనే వారికి బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# ఆమనగల్ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**ఆమనగల్,(మహాప్రభ )**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99లో భాగంగా ఆమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాటర్ ట్యాంక్, ఎలక్ట్రిక్ వర్క్స్, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శార్వాణి ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్‌ను గుర్తించారు. విద్యార్థులు, అధ్యాపకులు రాజకుమార్, గోపాల్, శ్రీవాణి నవనీత, రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సిఐ జానకిరామ్ రెడ్డికి సన్మానం



**ఆమనగల్లు, (మహాప్రభ )**
ఆమనగల్లు ఎస్.హెచ్.ఓ గా విధులు నిర్వర్తించి బదిలీపై తలకొండపల్లి ఎస్.హెచ్.ఓ గా వెళ్తున్న జానకిరామ్ రెడ్డిని బుధవారం ఆమనగల్లు సర్కిల్ కార్యాలయంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువల సత్కరించి అభినందించారు. ఉద్యోగులకు బదిలీలు సహజమేనని అన్నారు. 11 నెలలుగా ఆమనగల్లు పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎన్నో విశేష సేవలు అందించాలని కొనియాడారు. కార్యక్రమంలో శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

# బోగస్ ఓట్లపై ఫిర్యాదు



**ఆమనగల్లు,(మహాప్రభ )**
ఆమనగల్లు మున్సిపాలిటీ 7వ వార్డులో జరిగిన బోగస్ ఓట్ల నమోదుపై స్పందించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ కోఆర్డినేటర్, కాంగ్రెస్ అభ్యర్థి కృష్ణ నాయక్ కలిసి విజ్ఞప్తి చేశారు.బుధవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన ఆదివాసి విస్తృత స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షుడిని కృష్ణ నాయక్ కలిసి, అక్రమ ఓట్ల కారణంగా తన విజయావకాశాలు ఎలా దెబ్బతిన్నాయో వివరించారు.

## బిజినెస్

# మహిళలకు గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు



మహిళలకు బంగారం, వెండిలు శుభవార్త వినిపించాయి. ప్రతి రోజు బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. భౌగోళిక రాజకీయ పరిణామాలు, అమెరికా డాలర్ విలువ తగ్గడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.నివేదికల అంచనా ప్రకారం.. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా గ్లోబల్ ఆయిల్ సరఫరాపై అనిశ్చితి పెరిగింది. ఈ పరిస్థితి గోల్డ్, సిల్వర్ ధరలపై కూడా ప్రభావం చూపుతోంది. దీంతో విలువైన లోహాల ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇరాన్ యుద్ధం కారణంగా గ్లోబల్ టెన్షన్ పెరగడం వల్ల ప్రపంచం వినియోగించే ఆయిల్‌లో దాదాపు నాల్గవ వంతు సరఫరా అడ్డంకులు ఎదుర్కొంటోంది.తాజాగా గురువారం బంగారం, వెండి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా1090 రూపాయలు తగ్గగా, అదే 22 క్యారెట్ల10 గ్రాములపై 1000 రూపాయలు తగ్గింది.ధరలు తగ్గిన తర్వాత తెలుగు రాష్ట్రాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,62,220 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,48,700 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే ఇది కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. కిలో వెండిపై ఏకంగా 10,000 రూపాయల వరకు దిగి వచ్చింది. ధర తగ్గిన తర్వాత కిలో గ్రాము ధర 3 లక్షల నుంచి 2,90,000 వరకు దిగి వచ్చింది. అలాగే ఇతర నగరాల్లో 2,80,000 వద్ద కొనసాగుతోంది. అంటే ఇతర నగరాల్లో తక్కువ ధర ఉంది.

# యమహా బైకులపై ఆఫర్లు



**హైదరాబాద్,**

ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ యమహా మోటర్..ఉగాది పండుగను దృష్టిలో పెట్టుకొని ఎంపిక చేసిన స్కూటర్లు, మోటర్‌సైకిళ్లపై ప్రత్యేక తగ్గింపు ధరలతో విక్రయించనున్నట్లు ప్రకటించింది.ఆర్15 సిరీస్ వాహనాలపై రూ.6 వేల వరకు తగ్గింపునిస్తున్న సంస్థ..రేజెడ్‌ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్ మాడల్‌పై రూ.7 వేల ప్రయోజనాలు, ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌ను రూ.4,999 డౌన్‌పేమెంట్ చేసి కొనుగోలు చేయవచ్చునని తెలిపింది. అలాగే ఎఫ్‌జెడ్-ఎస్ ఎఫ్ఐ హైబ్రిడ్‌ను రూ.7,999 ముందస్తుగా చెల్లించి కొనుగోలు చేయవచ్చునని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# భారీ నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్‌లు..




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలను చవిచూశాయి. మరోసారి తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇరాన్ , అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం తీవ్రతరం అవుతుండటం, ఎఫ్ఐఐ ల విక్రయాలు కొనసాగుతుండటం లాంటివి ప్రతికూల ప్రభావం చూపాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు మరోసారి భగ్గుమనడం కూడా సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.దాంతో దేశీయ స్టాక్ మార్కెట్‌లు బేర్ గుప్పిట్లోకి వెళ్లాయి. సందట్లో సడేమియా అన్నట్లు భారత్ సహా 16 దేశాల వాణిజ్య పద్ధతులపై ట్రంప్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించడంతో కొత్త టారిఫ్ భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్లకుపైగా పతనమైంది. నిఫ్టీ 23,650 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 76,369.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,863.71) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,871.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 829.29 పాయింట్ల నష్టంతో 76,034.42 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 227.70 పాయింట్ల నష్టంతో 23,639.15 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 92.17గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి.

## స్పోర్ట్స్


# చిక్కుల్లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా

### జాతీయ జెండాను చుట్టుకుని ప్రియురాలితో రొమాన్స్..



టీ20 ప్రపంచకప్ 2026 గ్రాండ్ విక్టరీ తర్వాత సంబరాల్లో మునిగిపోయిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పుడు చట్టపరమైన సమస్యలను చిక్కుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించిన విషయం తెలిసిందే. భారత్ జట్టు మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన వేళ మైదానంలో హార్దిక్ చేసిన కొన్ని పనులు ఈ వివాదానికి దారితీశాయి. మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా తన భుజాలపై జాతీయ జెండాను చుట్టుకుని మైదానమంతా పరుగెత్తుతూ సందడి చేశారు. అయితే ఆ తర్వాత తన ప్రియురాలు మహికా శర్మతో కలిసి పోడియంపై పడుకుని వేడుకలు చేసుకున్న సమయంలో కూడా జాతీయ జెండాను శరీరంపైనే ఉంచుకోవడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ విషయంపై పుణేకు చెందిన న్యాయవాది వాజిద్ ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆయన సమర్పించిన ఫిర్యాదులో 1971 జాతీయ గౌరవ అవమానాల నిరోధక చట్టం కింద హార్దిక్ ప్రవర్తన జాతీయ పతాకాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. జెండాను ఒంటికి చుట్టుకుని పడుకోవడం, ఆ స్థితిలో అసభ్యంగా ప్రవర్తించడం మువ్వన్నెల జెండా గౌరవాన్ని తగ్గించేలా ఉందని వాజిద్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ప్రస్తుతం ఈ ఫిర్యాదుపై పోలీసులు ప్రాథమిక విచారణ జరుపుతున్నారు. సోషల్ మీడియాలో సైతం ఈ ఘటనపై మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు పాండ్యాకు మద్దతుగా నిలుస్తుండగా, మరికొందరు దేశానికి ప్రాతినిధ్యం వహించే ఆటగాళు జాతీయ చిహ్నాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ట్రోఫీ గెలిచాక గౌతమ్ గంభీర్ చెప్పిన తొలి మాట ఇదే.



టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత్ మూడోసారి టీ20 వరల్డ్ కప్ ట్రోఫీని సొంతం చేసుకుని కొత్త రికార్డు సృష్టించింది. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం డ్రెస్సింగ్ రూమ్‌లో జట్టు విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంది. ఆ సమయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్లకు ఓ సందేశం ఇచ్చారు.టీ20 వరల్డ్ కప్ ట్రోఫీని టేబుల్‌పై ఉంచి గౌతమ్ గంభీర్ జట్టును ఉద్దేశించి మాట్లాడిన మాటలను సూర్యకుమార్ యాదవ్ వెల్లడించారు. "మన డ్రెస్సింగ్ రూమ్‌లో ఇదే అత్యంత ముఖ్యమైనది. ఇంకేమీ దీనికంటే ముఖ్యమైంది కాదు. మీరు ద్వైపాక్షిక సిరీస్‌లలో వంద మ్యాచ్‌లు గెలిచినా ఎవరు గుర్తు పెట్టుకోరు. కానీ వరల్డ్ కప్ ట్రోఫీని మాత్రం ఎప్పటికీ గుర్తుంచుకుంటారు" అని గంభీర్ అన్నారు.టోర్నమెంట్ ప్రారంభంలో జట్టు ప్రదర్శన చాలా తీవ్రంగా సాగిందని సూర్యకుమార్ యాదవ్ తెలిపారు. మొదటి నాలుగు మ్యాచ్‌లలో ఆటగాళ్లు అంతగా ఫోకస్‌గా ఉండటంతో గంభీర్ నవ్వే అవకాశం కూడా రాలేదని ఆయన సరదాగా చెప్పారు. అయితే తర్వాత జట్టు అద్భుతంగా బ్యాటింగ్ చేస్తూ భారీ స్కోర్లు నమోదు చేయడంతో కోచ్ చాలా ఆనందించారని చెప్పారు. కొన్ని మ్యాచ్‌ల్లో భారత్ 250కి పైగా పరుగులు సాధించడం జట్టు దూకుడును చూపించిందని అన్నారు.టీ20 వరల్డ్ కప్‌ను వరుసగా రెండోసారి గెలవడం జట్టుకు గొప్ప అనుభూతినిచ్చిందని సూర్యకుమార్ యాదవ్ చెప్పారు. ఈ విజయం జట్టు కృషి, ప్రణాళికలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందే భారత జట్టు పూర్తి స్థాయి ప్రణాళికతో సిద్ధమైందని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించారు.భారతదేశంలో మ్యాచ్‌లు జరగనున్నందున పిచ్ పరిస్థితులు, ఆటతీరు ఎలా ఉండాలో ముందుగానే అర్థం చేసుకున్నామని తెలిపారు. జట్టు సభ్యులు ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడటం విజయానికి కీలకమైందని ఆయన చెప్పారు.

# ఐపీఎల్ 2026 ఛాంపియన్‌గా ముంబై ఇండియన్స్..

### షెడ్యూల్‌తో బయటపడ్డ నిజం..?




భారత క్రికెట్ నియంత్రణ మండలి ఐపీఎల్ 2026 షెడ్యూల్‌ను ప్రకటించింది. నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రారంభంగా 20 మ్యాచ్‌ల షెడ్యూల్ మాత్రమే వెల్లడించారు. ఈ టోర్నమెంట్ తొలి మ్యాచ్ మార్చి 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (=జదీ) జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడనుంది.

ముంబై ఇండియన్స్ ఛాంపియన్ అవుతుందా..?

ఐపీఎల్ 2026 షెడ్యూల్‌లో ఒక ఆసక్తికర యాదృచ్ఛికం కనిపిస్తోంది. 2017లో కూడా ఐపీఎల్ తొలి మ్యాచ్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్యే జరిగింది. ఆ సీజన్‌లో చివరకు ముంబై ఇండియన్స్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు 2026లో కూడా అదే రెండు జట్లు తొలి మ్యాచ్ ఆడబోతుండటంతో ముంబై ఇండియన్స్ మరోసారి టైటిల్ గెలుస్తుందా అనే చర్చ క్రికెట్ వర్గాల్లో మొదలైంది.




# ఆసక్తికరంగా 'దీవాన' టీజర్

## ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు!..

టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా "ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు" మరియు "అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా" వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

విలేకరులు కావలెను
తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
MAHAA PRABHA NEWS
జిల్లా పరిధిలో పని చేయుటకు విలేకరులు కావలెను
నమస్తే మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
తెలుగు పత్రిక
రాష్ట్రాలలో జిల్లా పరిధిలో పని చేయుటకు విలేకరులు కావలెను
నిజాయితీ,నిబద్ధత కలిగిన విలేకరులు కావలెను.
భాషపై కనీస అవగాహన కలిగి ఉండి,వార్తలు రాయగలిగే సామర్థ్యం ఉన్నవారు అర్హులు అనుభవజ్ఞులకే కాకుండా,ఆసక్తిగా ఉన్నవారు నూతన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించబడుతుంది.
స్టాఫర్లు, బ్యూరోలు, ఆర్సీలు, మండల రిపోర్టర్‌లు, తెలంగాణ రాష్ట్రానికి STATE INCHARGE కావలెను.
9160600610
Please share your details on WhatsApp. We will contact you."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com
aruhi
aruhi group

## ఉగాది సందర్భంగా విడుదల కానున్న "ఇంకెన్నాళ్లు ఈ దూరం బావ" వెబ్ సిరీస్ ఫస్ట్ పోస్టర్


యువతరం ప్రతిభను ప్రతిబింబించేలా ఒక మంచి బావ -- మరదల ప్రేమ కథ ఆధారంగా రూపొందుతున్న కొత్త వెబ్ సిరీస్ "ఇంకెన్నాళ్లు ఈ దూరం బావ" త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. షార్ట్ ఫిల్మ్‌ల ద్వారా మంచి అనుభవం సంపాదించిన యువతరం ఈ వెబ్ సిరీస్‌ను యూట్యూబ్ వేదికగా ప్రేక్షకులకు అందించేందుకు సిద్ధమవుతోంది.ఈ వెబ్ సిరీస్‌లో అజయ్ పిడుగు మరియు శరణ్య రాజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రానికి భాగ్య -- రామచంద్రం దర్శక నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.ఈ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించిన మొదటి పోస్టర్‌ను "కామారెడ్డి కుర్రాడు" యూట్యూబ్ ఛానల్‌లో విడుదల చేయనున్నారు.ఈ నేపథ్యంలో యువతరం చేస్తున్న ఈ సృజనాత్మక ప్రయత్నాన్ని అందరూ ఆదరించాలని కామారెడ్డి కుర్రాడు టీమ్ విజ్ఞప్తి చేసింది.

## హిట్ కోసం ఎదురుచూస్తున్న బ్యూటీ..

చాలా మంది ముద్దుగుమ్మలు సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ చాలా యాక్టివ్ గా ఉంటారు. ఈ మధ్య కాలంలో సినిమాల్లో హీరోయిన్స్ పాత్రలు చాలా వరకు తక్కువ ఉంటున్నాయి. దాంతో సినిమాలతో పాటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. రకరకాల ఫోటో షూట్స్, వీడియోలతో అభిమానులను కవ్విస్తున్నారు.అలాంటి వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. టాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే హీరోయిన్‌గా మంచి గుర్తుంపు తెచ్చుకుంటుంది ఈ చిన్నది విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ఇక సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఈ చిన్నది. రోజు రోజుకు గ్లామర్ డోస్ పెంచేస్తూ నెటిజన్స్‌ను దర్శక నిర్మాతలను ఆకర్షిస్తుంది.పై ఫోటో క్యూట్ లుక్‌లో కనిపిస్తున్న ముద్దుగుమ్మ ఎవరో గుర్తుపట్టారా.? చేసింది తక్కువ సినిమాలే కానీ క్రేజ్ మాత్రం విపరీతంగా సొంతం చేసుకుంది. గ్లామర్ డోస్ తో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తున్న ఈ హీరోయిన్ ఎవరో కనిపెట్టారా.? ఆమె మరెవరో కాదు టాలీవుడ్ క్రేజీ బ్యూటీ.. తెలుగమ్మాయి అనన్య నాగళ్ల.ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రలు చేసింది అనన్య. మల్లేశం సినిమాతో హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మల్లేశం సినిమాలో అనన్య తన నటనతో ఆకట్టుకుంది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన వకీల్ సాబ్‌తో మంచి క్రేజ్ తెచ్చుకుంది.బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూనే ఉంది అనన్య. కానీ ఆ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ప్రభావం చూపలేకపోతున్నాయి. ప్రస్తుతం అనన్య భారీ ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో అనన్య చేసే రచ్చ అంతా ఇంతా కాదు. గ్లామర్ డోస్ పెంచి కుర్రాళ్లను కవ్విస్తుంది అనన్య. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ నెటిజన్స్ కు కిర్రెక్కిస్తున్నాయి.






## కీరవాణి కొడుకుతో పీకల్లోతు ప్రేమ...

### బలగం హీరోయిన్ పెళ్లి వార్తలు వైరల్

తెలుగు సినీ పరిశ్రమలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న కావ్య కళ్యాణ్ రామ్ ఆ తర్వాత హీరోయిన్‌గా మారి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. చిన్నప్పుడే పలు సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె, పెద్దయ్యాక హీరోయిన్‌గా కూడా వరుస అవకాశాలు అందుకుంటోంది. హీరోయిన్‌గా ఆమె చేసిన మసూద, బలగం, ఉస్తాద్ వంటి సినిమాలు మంచి గుర్తింపు తెచ్చి పెట్టాయి. ముఖ్యంగా 'బలగం' సినిమా భారీ విజయాన్ని సాధించడంతో కావ్యకు మరింత క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం కూడా ఆమె పలు కొత్త ప్రాజెక్టులతో బిజీగా ఉంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా కావ్య చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచూ తన ఫోటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులతో టచ్‌లో ఉంటోంది. ఆమె పోస్ట్ చేసే ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.ఇదిలా ఉంటే ప్రస్తుతం కావ్య కళ్యాణ్ రామ్ పెళ్లి గురించి టాలీవుడ్‌లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి పెద్ద కుమారుడు, గాయకుడు ,సంగీత దర్శకుడు కాళ భైరవతో కావ్య ప్రేమలో ఉన్నారని వార్తలు వినిపిస్తున్నాయి. కాల భైరవ మొదట గాయకుడిగా తన కెరీర్‌ను ప్రారంభించి మంచి గుర్తింపు సంపాదించాడు. తర్వాత సంగీత దర్శకుడిగా కూడా తన ప్రతిభను చూపిస్తూ వరుసగా సినిమాలకు సంగీతం అందిస్తున్నాడు. తన ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ టాలీవుడ్‌లో మంచి స్థానం సంపాదించుకుంటున్నాడు. ఇక గత కొన్నేళ్లుగా కాల భైరవ మరియు కావ్య కళ్యాణ్ రామ్ మధ్య స్నేహం ప్రేమగా మారిందని టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. వీరిద్దరూ చాలా కాలంగా డేటింగ్ చేస్తున్నారని, ఇప్పటికే ఇరు కుటుంబాలు కూడా వారి ప్రేమను అంగీకరించాయని వార్తలు వస్తున్నాయి. ఇక ఈ ఏడాదిలోనే వీరి పెళ్లి జరిగే అవకాశం ఉందని కూడా సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కీరవాణి కుటుంబంలో మరో పెళ్లి కూడా జరిగింది. ఆయన చిన్న కుమారుడు సింహా కోడూరి ప్రముఖ నటుడు మురళి మోహన్ మనవరాలిని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు పెద్ద కుమారుడు కాల భైరవ పెళ్లి కూడా జరగబోతుందన్న వార్తలు వినిపిస్తుండటంతో ఈ విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఇప్పటివరకు ఈ వార్తలపై కావ్య కళ్యాణ్ రామ్ లేదా కాల భైరవ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో వీరి ప్రేమ, పెళ్లి వార్తలు నిజమా కాదా అన్నది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## నాకు ఎక్కువగా అలాంటి పాత్రలే వస్తున్నాయి.

### నటి హరితేజ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు హరితేజ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సీరీయల్స్ ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈమె.. పలు టీవీషోలో కనిపించి మెప్పించింది. అలాగే సినిమాలతో పాటు బిగ్ బాస్ గేమ్ షోలోనూ కనిపించి ఆకట్టుకుంది. మనసు మమత, రక్త సంబంధం, అభిషేకం, తాళి కట్టు శుభవేళ, శివరంజని, కన్యాదానం ఇలా పలు సీరియల్స్ లో నటించింది హరితేజ. అలాగే సినిమాల్లోనూ చక్కటి పాత్రలు చేసి మెప్పించింది. ముఖ్యంగా అ ఆ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అఆ సినిమాతో వెండితెర పై మంచి గుర్తింపు తెచ్చుకుంది హరితేజ. ఈ సినిమాలో హీరోయిన్ సమంత పనిమనిషిగా నటించింది. అలాగే తన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంది హరితేజ.ప్రస్తుతం లేచింది మహిళా లోకం అనే సినిమాలో నటిస్తుంది హరితేజ. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ లో ఆమె మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మీరు చాలా సినిమాల్లో పనిమనిషి పాత్రల్లోనే కనిపిస్తున్నారు. దానికి ఏదైనా ప్రత్యేకమైన కారణం ఉందా.? అని ఓ జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు ఆమె ఆసక్తికర సమాధానం తెలిపారు. ఆ పాత్రకు తాను బ్రాండ్ అంబాసిడర్‌లా మారిపోయానని సరదాగా అన్నారు హరితేజ, కాగా చాలా మంది రచయితలు ఆ పాత్రలు రాస్తున్నప్పుడు నన్నే ఊహించుకుని రాస్తున్నారు. వాళ్ల ఆలోచన మార్చితే నా పాత్రలు కూడా మారుతాయి చెప్పుకొచ్చింది హరితేజ. అలాగే తాను ఇటీవలే వేరే పాత్రలు కూడా చేశానని తెలిపింది.. అయితే ఒక పాత్రతో ముద్రపడితే దాన్ని మార్చుకోవడం కష్టమే.. జనాలకు అలానే ముద్రపడిపోతాము.. ఇక పై ఇలాంటి పాత్రలు తగ్గిపోవచ్చు అని తెలిపింది హరితేజ. అదేవిధంగా ఒకేరకమైన పాత్రలు చేయాలని నేను ఎప్పుడూ ఫిక్స్ అవ్వను.. ఏపాత్ర వచ్చినా దానికి న్యాయం చేయాలనే చూస్తాను.. ఇతర పాత్రలు వస్తే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని తెలిపింది హరితేజ.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com